




# క్రైమ్ THE మిర్రర్®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

శనివారం 2-8-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఆర్టీఏ



జగిత్యాల, ఆగస్టు6(ఆర్ఎన్ఏ): తమ విధులను సక్రమంగా నిర్వర్తించటానికి కొందరు అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో

2లో

## ముడుపులు లేనిదే పని జరగదు

తాను ఎమ్మెల్యే బంధువునంటూ ఓ పంచాయతీ సెక్రటరీ హంగామా

మితిమీరుతున్న చింతపల్లి మేజర్ గ్రామపంచాయతీ అధికారి చేతివాటం.

గ్రామపంచాయతీ వర్కర్ ల జీతాల పేరిట డబ్బులు డిమాండ్.

ఇల్లు పర్మిషన్ కు లెక్కే లేదు.





## రేషన్ కార్డుల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న

# కాంగ్రెస్ ప్రభుత్వం..

కనీస ప్రోటోకాల్ పాటించకుండా రేషన్ కార్డుల పంపిణీ..

వేల సంఖ్యలో దరఖాస్తులు చేస్తే అర్హులను పక్కన పెట్టి కాంగ్రెస్ వారికే కార్డుల పంపిణీ..

రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,

మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



2లో

గండిపేట్(క్రైం మిర్రర్): కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇస్తామంటూ సామాన్య ప్రజలందరినీ మోసం చేసిందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ప్రజలకు సంక్షేమ పథకాల పేరిట మభ్యపెట్టడమే పనిగా కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుకుందని ఆయన విమర్శించారు.సంక్షేమ పథకాలను కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలకు పంచుకుంటూ

# ముడుపులు లేనిదే పని జరగదు

(మొదటి పేజీ తరువాయి)

**నల్లగొండ(క్రైమ్ మిర్రర్):-** జిల్లాలోని చింతపల్లి మండలంలోని, ఓ మేజర్ గ్రామపంచాయతీ సెక్రటరీ చేతివాటం అంతా ఇంతా కాదనే చెప్పుకోవాలి.. పనికో రేటు లెక్కన వసూలు చేస్తున్న సదరు అధికారి, తాను ఎమ్మెల్యే దగ్గరి బంధువునంటూ ప్రచారం చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. ఆ గ్రామపంచాయతీ వర్కర్ లలో కొంతమందికే నెలనెల జీతాలు వస్తున్నాయి.. అట్టి జీతాలను మిగిలిన వారందరూ కూడా సమంగా పంచుకోవడం ప్రతి నెల ఆనవాయితీగా మారింది. ఈ సమస్య తీర్చి, పని చేసే అందరికి వేతనాలు వచ్చేలా తాను చేస్తానని, అందుకు గాను ఒక్కొక్కరు అయిదు వేల చొప్పున డబ్బులు ఇవ్వాలని సదరు అధికారి డిమాండ్




చేసినట్లు ఆరోపణలు వినపడుతున్నాయి.!? ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మొహమాటం లేకుండానే, ఇంత కావాలని డిమాండ్ చెయ్యటం మొదలుపెట్టారని, నగదు ఇవ్వని వారి పనులు ఆలస్యం చేస్తూ, డబ్బులు ఇచ్చేలా వాతావరణం ఏర్పాటు చేసుకుంటున్నారని స్థానికులు అనుకుంటున్నారు. ఇక ఇల్లు పర్మిషన్ కోసం వెళ్తే, ఎక్కువ మొత్తంలోనే ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.!? గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి పనికి కొంత డబ్బును వసూలు చేస్తూ, గ్రామస్థులను ఇబ్బంది పెడుతున్నట్లు సమాచారం.! వెంచర్లు, వాటి అనుమతులపై పెద్ద పద్దే ఉందంటున్నారు పబ్లిక్. పని కోసం వచ్చిన ప్రజలను చిన్న చూపు చూస్తూ, సరైన సమాధానం కూడా చెప్పడం లేదని తెలుస్తుంది.!? నిజానికి తాను ఎమ్మెల్యే బంధువేనా అనుకుంటే, అవాస్తవమనే చెబుతున్నారు నాయకులు. తన పని తాను సరిగ్గా చేసుకోక, ఎమ్మెల్యే తన బంధువని చెప్పుకోవడంలో అసలు మతలబు ఏంటనేది తెలియడం లేదు. ఇంతకు ముందు విధులు నిర్వహించిన ప్రాంతాలలో కూడా ఆ అధికారి వాలకం ఇలానే ఉండేదని చెబుతున్నారు.

# రేషన్ కార్డుల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

(మొదటి పేజీ తరువాయి)

సామాన్య ప్రజలకు మొండి చేయి చూపారని ఆరోపించారు.గత మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తే కనీసం స్థానిక డివిజన్ కార్పొరేటర్ అయిన తనకు సమాచారం ఇవ్వకపోవడం ఏంటని విస్మయం వ్యక్తం చేశారు.ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన కాంగ్రెస్ పాలనపై,స్థానిక ఎమ్మెల్యే,అధికారులపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుట్టుచప్పుడు కాకుండా స్థానిక ఎమ్మెల్యే పార్టీ మారారని,తన వెంట ఉన్న వారికే ప్రాధాన్యతను ఇస్తూ సంక్షేమ పథకాలను చేరువ చేస్తున్నారని మండిపడ్డారు.మంత్రి శ్రీధర్ బాబు వచ్చి రేషన్ కార్డులను పంపిణీ చేసినప్పుడు కనీసం ప్రోటోకాల్ ప్రకారం తనకు సమాచారం ఎందుకు ఇవ్వలేదని తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు.ఇదంతా స్థానిక ఎమ్మెల్యే,కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రగా ఆయన అభివర్ణించారు.ఇలాంటి కుట్రలతో స్థానికంగా కాంగ్రెస్ ఆధిపత్యాన్ని పెంచుకుంటూ ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తున్నట్లు మండిపడ్డారు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో 21737 వేల మంది నిరుపేదలు దరఖాస్తులు చేసుకుంటే కనీసం 347 లబ్ధిదారులకు కూడా రేషన్ కార్డులు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు.రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల సమావేశంలా నిర్వహించుకోవడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు.స్థానిక ప్రజా ప్రతినిధులకు కనీస సమాచారం ఎందుకు ఇవ్వలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని అధికారులను ఆయన నిలదీశారు.కాంగ్రెస్ ప్రభుత్వ తీరు ప్రతిపక్షాలను ఎలాగైనా ఇబ్బందులకు గురి చేయాలనే చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.స్థానిక ఎమ్మెల్యే,కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, అధికారులను నిలదీస్తామని భయంతోనే తమను,ఇతర ప్రతిపక్ష నాయకులను రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆహ్వానించలేదని వ్యాఖ్యానించారు.ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ తీరును,ఎమ్మెల్యే పైశాచికత్వాన్ని గమనిస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి,స్థానిక ఎమ్మెల్యేకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని,అందరినీ సమన్వయం చేసుకొని ప్రభుత్వంపై బీజేపీ తరపున పోరాటాలను కొనసాగిస్తామని హెచ్చరించారు.

## లంచం తీసుకుంటూ

# ఏసీబీకి పట్టుబడ్డ ఆర్టీవో

ఏసీబీ అధికారులు పక్కా వల పన్ని ఓ అధికారిని పట్టుకున్నారు. మరికొద్ది రోజుల్లో పదవీ విరమణ చేయబోతున్న ఓ జిల్లా అధికారి లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. జగిత్యాల జిల్లాలో జరిగిన ఘటన వివరాలు.. జిల్లా రవాణాశాఖాధికారి భద్రునాయక్ ఈనెల 31న రిటైర్‌మెంట్ కాబోతున్నారు. అయితే పట్టుకున్న జేసీబీని విడిచిపెట్టేందుకు శశిధర్ అనే వ్యక్తి అధికారిని ఆశ్రయించాడు. ఇద్దరి మధ్య చివరకు రూ. 22 వేలు లంచంగా తీసుకునేందుకు డీటీవో అంగీకారం చేసుకున్నాడు. బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా బుధవారం జగిత్యాల రవాణాశాఖ కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడులు చేశారు. డీటీవో వద్ద లభించిన రూ. 22 వేలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.






## వ్యాపార లావాదేవీలపై

# చర్చకు నేను సిద్ధం

**నాపై ఆరోపణలకు ఆధారాలు ఉంటే చూపించాలి.**

**నా కుటుంబంపై హత్యాప్రయత్నం చేయడం దారుణం.**

**వివాదాలు వ్యక్తిగతంగా చూసుకోవాలి : కిట్స్ కళాశాల చైర్మన్ మిలా సత్యనారాయణ**

కోదాడ ఆగస్టు 06 ( క్రైమ్ మిర్రర్ ): కోదాడ: తనపై కొందరు వ్యక్తులు చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు ఉంటే వాటిని చూపించాలని, నిరాధార ఆరోపణలు చేస్తూ తన సంస్థలను దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్న వారు ఆ చర్యలను ఇకనైనా మానుకోవాలని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ అన్నారు. తనపై, తన కుటుంబం పై ఇటీవల సూర్యాపేట వద్ద హత్యాయత్నం జరిగిన నేపధ్యంలో ఆయన బుధవారం కోదాడలో ప్రెస్ మీట్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2006కి పూర్వం తాను వ్యాపారవేత్తననీ తనపై ఎలాంటి ఆరోపణలు లేవన్నారు. ఆ సమయంలో కోదాడ ఈ వీ రెడ్డి డిగ్రీ కాలేజ్ నిర్వాహకులు గింజల రమణా రెడ్డి తన వద్దకు వచ్చి తమ విద్యా సంస్థలు దివాలా తీస్తున్నాయని, వాటిని రక్షించేందుకు అప్పు కావాలని తన దగ్గరకు వచ్చారన్నారు. ఈ క్రమంలోనే అప్పు పెరిగిపోయి చివరకు అప్పు తీర్చేందుకు పెట్టుబడిగా మార్చాలని కోరడంతో తాను కూడా విద్యార్థుల భవిష్యత్తు, అధ్యాపకుల ఉపాధి అవకాశాలు దెబ్బ తినకుండా ఉండేందుకు దాన్ని పెట్టుబడి గా మార్చానన్నారు. అప్పటి కాలేజీ నిర్వహణ వారు చూశారనీ, తన తెలియకుండానే అనుమతుల కోసం కొన్ని తప్పుడు పత్రాలు సృష్టించారని వాటితోనే అనుమతులు తెచ్చారన్నారు. కాలేజీ నిర్వహణ లో కొన్ని లోపాలు గమనించడంతో తాను ఇదేమిటని అడగటంతో వారు కళాశాల నిర్వహణ నుంచి తప్పుకుంటున్నావని చెప్పి వెళ్లిపోయారన్నారు. నాటినుండి నేటి వరకు అదే పనిగా ఆరోపణలు చేస్తూ తన విద్యా సంస్థను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. వారు చేసే ఆరోపణలపై గతంలో తాను జెఎన్టియు , ఎ సి టి యు అధికారులకు వివరించానని దానితో వారు సంతృప్తి చెందారన్నారు. అదే విధంగా కొమరబండలోని రామ్ కో మిల్లు యజమాని వెంపటి వెంకటేశ్వర రావు కూడా వచ్చి అప్పుల బారి నుండి కాపాడాలని కోరాడని అన్నారు. ఆయనకు కూడా ఆర్థిక సహాయం చేసి కాపాడాననీ చెప్పారు. తరువాత కాలంలో తమ సంస్థలు బాగా నడవడం తో అసూయ చెందిన వారు తనపై గత 15 ఏళ్లుగా ఆరోపణలు లేని ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. చివరకు తనపై కక్ష పెంచుకొని తనను తన కుటుంబాన్ని అంతం చేసేందుకు హత్యాయత్నం చేశారన్నారు. తనపై ఆరోపణలు చేస్తున్న రమణా రెడ్డి ఈనెల 7వ తేదీన ,వెంపటి వెంకటేశ్వర రావు 8వ తేదీన లు కొమరబండలోని వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీ వద్ద చర్చకు రావాలని ఆయన డిమాండ్ చేశారు.

# దేశాన్ని అవహేళన చేయడం కాంగ్రెస్ కు కొత్తేమీ కాదు

- గుడ్డిగా వ్యతిరేకించడం కాంగ్రెస్ విధానం.
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.



**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** 2022లో భారత భూభాగాన్ని చైనా ఆక్రమించిందని అసత్య ప్రచారం చేసినా రాహుల్ గాంధీని విశ్వసనీయ ఆధారం ఏమైనా ఉందా అని నిజమైన భారతీయులు ఇలా మాట్లాడరని రాహుల్ గాంధీని సుప్రీంకోర్టు మొట్టికాయలు వేస్తే భారతీయతను ప్రశ్నించే హక్కు సుప్రీంకోర్టుకు లేదని ప్రియాంకవాద్రా చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మరిపెల్లి సత్యమ్ విమర్శించారు.గాంధీ పేరు చెప్పుకునే సోనియా కుటుంబానికి భారతదేశం పట్ల భక్తి,గౌరవం,ప్రేమ లేదని రాహుల్ గాంధీ ఎప్పుడు మాట్లాడిన దేశాన్ని అవహేళన చేస్తూ మాట్లాడుతుంటాడని పార్లమెంటు సాక్షిగా శత్రు దేశాలను పొగడడము భారత రాజ్యాంగం ప్రకారం స్వయం ప్రతిపత్తి కలిగిన భారత ఎన్నికల సంఘాన్ని దర్యాప్తు సంస్థలపై ప్రతిసారి విషయం కక్కడం రాహుల్ కు అలవాటైందని అన్నారు. కాంగ్రెస్ హయంలో 13వ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను నాలుగవ స్థానానికి తీసుకువస్తే భారత ఆర్థిక వ్యవస్థ చచ్చిపోయిందని మాట్లాడటం ఆయన రాజకీయ అపరిపక్వతకు నిదర్శనమని అన్నారు.పహాల్గాంలో హిందువుల జరిగిన చర్యకు ప్రతీకారంగా భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్, ఆపరేషన్ మహదేవ్ సైనిక చర్యను అనుమానించడం అంతే కాకుండా విదేశీ గడ్డపై ఎక్కడ అడుగుపెట్టిన భారతదేశాన్ని అవహేళన చేసుకుంటూ మాట్లాడడం హిందూ ధర్మంపై హిందూ దేవి దేవతలపై విషం చిమ్మడం హిందూ దేవుళ్ళు అయిన రాముడు చేతిలో బాణం శివుని చేతిలో త్రిశూలం హనుమాన్ చేతిలో గద కృష్ణుడు చేతిలో సుదర్శన చక్రం ఉందని హిందూ దేవి దేవతలు హింసవాదులని మాట్లాడి కోట్లాది హిందువుల మనోభావాలు దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబెడ్కర్ రాసిన రాజ్యాంగంలో 370 ఆర్టికల్, మైనారిటీ కమీషన్,వక్ఫ్ బోర్డు లేదని భారత రాజ్యాంగాన్ని కాంగ్రెస్ హయాంలోనే అత్యధిక సార్లు సవరించి 1975లో ఎమర్జెన్సీ విధించి ఎలాంటి క్యాబినెట్ ఆమోదం లేకుండానే స్వామ్యవాదం, లౌకికవాదం అనే పదాలను రాజ్యాంగ పీఠికలో బలవంతంగా చొప్పించి అంబేద్కర్ ని అవమానపరిచి రాజ్యాంగానికి తూట్లు పొడిచి ఇప్పుడు అదే రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని రాజ్యాంగం ప్రమాదంలో పడిందని రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటూ ఊరూరా తిరుగుతూ అసత్య ప్రచారాలు చేయడం కాంగ్రెస్ పార్టీకే చెల్లుతుందని విమర్శించారు. ప్రజల సమస్యలపై మాట్లాడే హక్కు రాహుల్ కు ఉందని తమకు దేశ ప్రయోజనాలే ముఖ్యమని మాట్లాడుతున్న ఇండియా కూటమి నేతలు దేశ సార్వభౌమాధికారాన్ని కించపరిచే విధంగా రాహుల్ మాట్లాడితే సమర్థించుకోవడం సిగ్గుచేటని అన్నారు.


# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా - గృహ సందర్శనలు !

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** జగిత్యాల ప్రాజెక్ట్ పరిధిలో జగిత్యాల మండలంలోని లింగంపేట కుమ్మరి సంఘం లో సిడిపిఓ మమత ఆదేశాల మేర ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ మమత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్ట్ 1వ తేదీ నుంచి7 వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని తెలపడం జరిగింది. పుట్టిన ప్రతి బిడ్డకు ఒక గంట లోపు ముర్రుపాలు తాగించాలి అని, ఈ ముర్రుపాలు తాగించడం వలన బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుంది అని మరియు బిడ్డకు ఆరు నెలలు నిండే వరకు తల్లిపాలు మాత్రమే పట్టించాలి తల్లిపాలు ఖర్చు లేనివి ఖరీదు ,లేనివి కొలత లేనివి, ఆరు నెలలు దాటిన తర్వాత అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతం తో పాటు ఇంటిలో తయారు చేసిన అన్నము ఉడికించి నెయ్యి వేసి తినిపించవలెనని రెండు సంవత్సరంల వరకు బిడ్డకు తల్లిపాలు కొనసాగించవలెనని తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. పుట్టిన గంటలోపు పాలు పట్టించవలెనని మురుపాలలో శక్తి రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని బిడ్డకు అది మొదటి టీకా అని పాలలో కొలస్ట్రం అనే విటమిన్ ఉంటుందని లాక్టోజ్ అని తీయని తల్లి పదార్థం ఉంటుందని తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల ప్రేమ అనుబంధం పెరుగుతుందని ఆరోగ్యం మరియు తెలివితేటలు



ఎక్కువగా ఉంటాయని ఆరు నెలల వరకు బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఇతర ఏ పదార్థాలు ఇవ్వరాదని బిడ్డ కోరి నన్ను సార్లు పాలు ఇవ్వవలెనని తల్లి ఎప్పుడు బిడ్డకు కూర్చుని మాత్రమే పాలు ఇవ్వాలని గర్భవతులు బాలింతలు ప్రతిరోజు వారి ఆహారంలో ఆకుకూరలు పప్పు ధాన్యాలు కూరగాయలు గింజ ధాన్యాలు పండ్లు గుడ్డు పాలు తీసుకోవాలని చెప్పడం జరిగినది ఈ కార్యక్రమం ఆరు నెలలు నిండిన పిల్లలకి అన్నప్రాసన మరియు అక్షరాభ్యాసము గర్భిణీలకు, సీమంతము, గృహ సందర్శనలు వంటి కార్యక్రమాలు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్రాజెక్ట్ సూపర్వైజర్ నిర్మల, అంగన్వాడి టీచర్ లు, ఆయాలు, గర్భిణీలు బాలింతలు తల్లులు, పిల్లలు పాల్గొనడం జరిగింది.

# ఈనెల 30 కొండారెడ్డి పల్లిలో సీఎం ఇంటి ముట్టడి: తల్లోజు ఆచారీ



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఎన్నో అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని.. ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేసి తీరాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా ఎన్నికలకు ముందు నోటికొచ్చిన హామీలు ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆచారి అన్నారు. ఈనెల 15వ తేదీ లోపు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఈ నెల 30న వంగూరు మండలం కొండారెడ్డిపల్లిలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని ఆచారి హెచ్చరించారు. అంతకుముందు బిజెపి పట్టణ అధ్యక్షుడు గన్నోజు బాబీదేవ్ ఆధ్వర్యంలో స్థానిక పాలమూరు చౌరస్తా నుంచి పెద్ద ఎత్తున బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో కలిసి ర్యాలీగా రఘుపతి పేట చౌరస్తా శివాజీ చౌక్ లో సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు నల్లమల ప్రాంతానికి చెందిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినా కూడా ఈ ప్రాంతం అభివృద్ధి నోచుకోవడం లేదని ఎద్దేవా చేశారు. అదికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నా రైతు బంధు రూ. 15 వేలు, వృద్దులకు రూ. 4 వేల పెన్షన్, వికలాంగులకు రూ. 6 వేలు పెన్షన్, యువతకు నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ వివాహానికి తులం బంగారం ఇలా చెప్పుకుంటూ పోతే చాలా హామీలు ఉన్నాయని ఆచారి విమర్శించారు.



# ఉకోండి సమస్యలపై ఎంపిడిఓకు వినతి

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండలములోని ఉకోండి గ్రామములో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్థులు మాజీ ఎంపీటీసీ పొలగొని సైదులు గౌడ్ ఆధ్వర్యములో గ్రామస్థులు ఇంచార్జీ ఎంపిడిఓ విజయభాస్కర్ కు వినతి పత్రం అందజేశారు.. పొలగొని సైదులు గౌడ్ మాట్లాడుతూ గ్రామములో 5 నెలల నుండి మంచినీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు..స్పందించిన జిల్లా పంచాయతీ అధికారి,మండల అభివృద్ధి అధికారి వచ్చి పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు..గ్రామస్థులు బోయపల్లి రవి,దొడ్డి రవి, యర్రమాద నవీన్,దొడ్డి నాగరాజు పాల్గొన్నారు.

# బిడ్డకు తల్లిపాలే శ్రేష్టం



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండలములోని కొరటికల్ అంగన్వాడి సెంటర్ లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు..ఆరోగ్యశాఖ సూపర్వైజర్ పాతిమా పాల్గొని గర్భిణులకు, బాలంతలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. ఏఎన్ఎం సిహెచ్ పద్మ మాట్లాడుతూ .పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేష్టం అన్నారు..శారీరకంగా ఎదుగుదలకు తోడ్పడం జరుగుతుందన్నారు..పంచాయతీ సెక్రెటరీ జి శ్రీనివాస్ అంగన్వాడీ టీచర్లు అండాలు, సుజాత, యాదమ్మ ఆశ కార్యకర్తలు గర్భిణి స్త్రీలు పాల్గొన్నారు.

# జగిత్యాల ఆర్ టి ఏ అధికారి బద్రు నాయక్ , తన డ్రైవర్ ద్వారా రూ.22,000 లంచం తీసుకుంటుంగా పట్టుకున్న అవినీతి నిరోధక శాఖ అధికారులు..!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దాడులు, సోదాలు కొనసాగుతున్నా.. లంచాలకు అలవాటు పడిన అధికారుల తీరు మారట్లేదు.జగిత్యాల జిల్లా తాటిపల్లి ఆర్ టి ఏ కార్యాలయంలో శశిధర్ అనే అతని జేసీబీని విడిపించేందుకు రూ. 22 వేలు లంచం డిమాండు... ఆర్టిఏ అధికారి బద్రు నాయక్, తన డ్రైవర్ ద్వారా రూ. 22,000 లంచం తీసుకుంటుంగా. పట్టుకున్న ఏసీబీ అధికారులు. ఈనెల 31న పదవీ విరమణ కానున్న డి టి ఓ బద్రు నాయక్.



# దేశాన్ని అవహేళన చేయడం కాంగ్రెస్ కు కొత్తేమీ కాదు

- గుడ్డిగా వ్యతిరేకించడం కాంగ్రెస్ విధానం.
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.



**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** 2022లో భారత భూభాగాన్ని చైనా ఆక్రమించిందని అసత్య ప్రచారం చేసినా రాహుల్ గాంధీని విశ్వసనీయ ఆధారం ఏమైనా ఉందా అని నిజమైన భారతీయులు ఇలా మాట్లాడరని రాహుల్ గాంధీని సుప్రీంకోర్టు మొట్టికాయలు వేస్తే భారతీయతను ప్రశ్నించే హక్కు సుప్రీంకోర్టుకు లేదని ప్రియాంకవాద్రా చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మరిపెల్లి సత్యమ్ విమర్శించారు.గాంధీ పేరు చెప్పుకునే సోనియా కుటుంబానికి భారతదేశం పట్ల భక్తి,గౌరవం,ప్రేమ లేదని రాహుల్ గాంధీ ఎప్పుడు మాట్లాడిన దేశాన్ని అవహేళన చేస్తూ మాట్లాడుతుంటాడని పార్లమెంటు సాక్షిగా శత్రు దేశాలను పొగడడము భారత రాజ్యాంగం ప్రకారం స్వయం ప్రతిపత్తి కలిగిన భారత ఎన్నికల సంఘాన్ని దర్యాప్తు సంస్థలపై ప్రతిసారి విషయం కక్కడం రాహుల్ కు అలవాటైందని అన్నారు. కాంగ్రెస్ హయంలో 13వ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను నాలుగవ స్థానానికి తీసుకువస్తే భారత ఆర్థిక వ్యవస్థ చచ్చిపోయిందని మాట్లాడటం ఆయన రాజకీయ అపరిపక్వతకు నిదర్శనమని అన్నారు.పహాల్గాంలో హిందువుల జరిగిన చర్యకు ప్రతీకారంగా భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్, ఆపరేషన్ మహదేవ్ సైనిక చర్యను అనుమానించడం అంతే కాకుండా విదేశీ గడ్డపై ఎక్కడ అడుగుపెట్టిన భారతదేశాన్ని అవహేళన చేసుకుంటూ మాట్లాడడం హిందూ ధర్మంపై హిందూ దేవి దేవతలపై విషం చిమ్మడం హిందూ దేవుళ్ళు అయిన రాముడు చేతిలో బాణం శివుని చేతిలో త్రిశూలం హనుమాన్ చేతిలో గద కృష్ణుడు చేతిలో సుదర్శన చక్రం ఉందని హిందూ దేవి దేవతలు హింసవాదులని మాట్లాడి కోట్లాది హిందువుల మనోభావాలు దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబెడ్కర్ రాసిన రాజ్యాంగంలో 370 ఆర్టికల్, మైనారిటీ కమీషన్,వక్ఫ్ బోర్డు లేదని భారత రాజ్యాంగాన్ని కాంగ్రెస్ హయాంలోనే అత్యధిక సార్లు సవరించి 1975లో ఎమర్జెన్సీ విధించి ఎలాంటి క్యాబినెట్ ఆమోదం లేకుండానే స్వామ్యవాదం, లౌకికవాదం అనే పదాలను రాజ్యాంగ పీఠికలో బలవంతంగా చొప్పించి అంబేద్కర్ ని అవమానపరిచి రాజ్యాంగానికి తూట్లు పొడిచి ఇప్పుడు అదే రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని రాజ్యాంగం ప్రమాదంలో పడిందని రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటూ ఊరూరా తిరుగుతూ అసత్య ప్రచారాలు చేయడం కాంగ్రెస్ పార్టీకే చెల్లుతుందని విమర్శించారు. ప్రజల సమస్యలపై మాట్లాడే హక్కు రాహుల్ కు ఉందని తమకు దేశ ప్రయోజనాలే ముఖ్యమని మాట్లాడుతున్న ఇండియా కూటమి నేతలు దేశ సార్వభౌమాధికారాన్ని కించపరిచే విధంగా రాహుల్ మాట్లాడితే సమర్థించుకోవడం సిగ్గుచేటని అన్నారు.

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా - గృహ సందర్శనలు !

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** జగిత్యాల ప్రాజెక్ట్ పరిధిలో జగిత్యాల మండలంలోని లింగంపేట కుమ్మరి సంఘం లో సిడిపిఓ మమత ఆదేశాల మేర ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ మమత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్ట్ 1వ తేదీ నుంచి7 వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని తెలపడం జరిగింది. పుట్టిన ప్రతి బిడ్డకు ఒక గంట లోపు ముర్రుపాలు తాగించాలి అని, ఈ ముర్రుపాలు తాగించడం వలన బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుంది అని మరియు బిడ్డకు ఆరు నెలలు నిండే వరకు తల్లిపాలు మాత్రమే పట్టించాలి తల్లిపాలు ఖర్చు లేనివి ఖరీదు ,లేనివి కొలత లేనివి, ఆరు నెలలు దాటిన తర్వాత అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతం తో పాటు ఇంటిలో తయారు చేసిన అన్నము ఉడికించి నెయ్యి వేసి తినిపించవలెనని రెండు సంవత్సరంల వరకు బిడ్డకు తల్లిపాలు కొనసాగించవలెనని తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. పుట్టిన గంటలోపు పాలు పట్టించవలెనని మురుపాలలో శక్తి రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని బిడ్డకు అది మొదటి టీకా అని పాలలో కొలస్ట్రం అనే విటమిన్ ఉంటుందని లాక్టోజ్ అని తీయని తల్లి పదార్థం ఉంటుందని తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల ప్రేమ అనుబంధం పెరుగుతుందని ఆరోగ్యం మరియు తెలివితేటలు



ఎక్కువగా ఉంటాయని ఆరు నెలల వరకు బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఇతర ఏ పదార్థాలు ఇవ్వరాదని బిడ్డ కోరి నన్ని సార్లు పాలు ఇవ్వవలెనని తల్లి ఎప్పుడు బిడ్డకు కూర్చుని మాత్రమే పాలు ఇవ్వాలని గర్భవతులు బాలింతలు ప్రతిరోజు వారి ఆహారంలో ఆకుకూరలు పప్పు ధాన్యాలు కూరగాయలు గింజ ధాన్యాలు పండ్లు గుడ్డు పాలు తీసుకోవాలని చెప్పడం జరిగినది ఈ కార్యక్రమం ఆరు నెలలు నిండిన పిల్లలకి అన్నప్రాసన మరియు అక్షరాభ్యాసము గర్భిణీలకు, సీమంతము, గృహ సందర్శనలు వంటి కార్యక్రమాలు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్రాజెక్ట్ సూపర్వైజర్ నిర్మల, అంగన్వాడి టీచర్ లు, ఆయాలు, గర్భిణీలు బాలింతలు తల్లులు, పిల్లలు పాల్గొనడం జరిగింది.

# ఈనెల 30 కొండారెడ్డి పల్లిలో సీఎం ఇంటి ముట్టడి: తల్లోజు ఆచారి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఎన్నో అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని.. ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేసి తీరాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా ఎన్నికలకు ముందు నోటికొచ్చిన హామీలు ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆచారి అన్నారు. ఈనెల 15వ తేదీ లోపు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఈ నెల 30న వంగూరు మండలం కొండారెడ్డిపల్లిలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని ఆచారి హెచ్చరించారు. అంతకుముందు బిజెపి



పట్టణ అధ్యక్షుడు గన్నోజు బాబీదేవ్ ఆధ్వర్యంలో స్థానిక పాలమూరు చౌరస్తా నుంచి పెద్ద ఎత్తున బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో కలిసి ర్యాలీగా రఘుపతి పేట చౌరస్తా శివాజీ చౌక్ లో సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు నల్లమల ప్రాంతానికి చెందిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినా కూడా ఈ ప్రాంతం అభివృద్ధి నోచుకోవడం లేదని ఎద్దేవా చేశారు. అదికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నా రైతు బంధు రూ.15 వేలు, వృద్దులకు రూ.4 వేల పెన్షన్, వికలాంగులకు రూ. 6 వేలు పెన్షన్, యువతకు నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ వివాహానికి తులం బంగారం ఇలా చెప్పుకుంటూ పోతే చాలా హామీలు ఉన్నాయని ఆచారి విమర్శించారు.



# ఉకోండి సమస్యలపై ఎంపిడిఓకు వినతి

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండలములోని ఉకోండి గ్రామములో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్థులు మాజీ ఎంపీటీసీ పొలగొని సైదులు గౌడ్ ఆధ్వర్యములో గ్రామస్థులు ఇంచార్జీ ఎంపిడిఓ విజయభాస్కర్ కు వినతి పత్రం అందజేశారు.. పొలగొని సైదులు గౌడ్ మాట్లాడుతూ గ్రామములో 5 నెలల నుండి మంచినీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు..స్పందించిన జిల్లా పంచాయతీ అధికారి,మండల అభివృద్ధి అధికారి వచ్చి పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు..గ్రామస్థులు బోయపల్లి రవి,దొడ్డి రవి, యర్రమాద నవీన్,దొడ్డి నాగరాజు పాల్గొన్నారు.

# బిడ్డకు తల్లిపాలే శ్రేష్ఠం



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండలములోని కొరటికల్ అంగన్వాడి సెంటర్ లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు..ఆరోగ్యశాఖ సూపర్వైజర్ పాతిమా పాల్గొని గర్భిణులకు, బాలంతలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. ఏఎన్ఎం సిహెచ్ పద్మ మాట్లాడుతూ .పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేష్ఠం అన్నారు..శారీరకంగా ఎదుగుదలకు తోడ్పడం జరుగుతుందన్నారు..పంచాయతీ సెక్రెటరీ జి శ్రీనివాస్ అంగన్వాడీ టీచర్లు అండాలు, సుజాత, యాదమ్మ ఆశ కార్యకర్తలు గర్భిణి స్త్రీలు పాల్గొన్నారు.

# జగిత్యాల ఆర్ టి ఏ అధికారి బద్రు నాయక్ , తన డ్రైవర్ ద్వారా రూ.22,000 లంచం తీసుకుంటుంగా పట్టుకున్న అవినీతి నిరోధక శాఖ అధికారులు..!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దాడులు, సోదాలు కొనసాగుతున్నా.. లంచాలకు అలవాటు పడిన అధికారుల తీరు మారట్లేదు.జగిత్యాల జిల్లా తాటిపల్లి ఆర్ టి ఏ కార్యాలయంలో శశిధర్ అనే అతని జేసీబీని విడిపించేందుకు రూ.22 వేలు లంచం డిమాండు... ఆర్టిఏ అధికారి బద్రు నాయక్, తన డ్రైవర్ ద్వారా రూ.22,000 లంచం తీసుకుంటుంగా. పట్టుకున్న ఏసీబీ అధికారులు. ఈనెల 31న పదవీ విరమణ కానున్న డి టి ఓ బద్రు నాయక్.





## కే జి బి వి పాఠశాలను పరిశీలించిన ఎంపీడీవో శైలజా రాణి

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ఆగస్ట్ 07: న్యూస్:** రామగిరి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి పాఠశాలను బుధవారం ఎంపీడీవో శైలజా రాణి పరిశీలించారు. కిచెన్ రూమ్, డైనింగ్ హాల్, టాయిలెట్లు పరిశుభ్రంగా ఉన్నాయా అనే విషయంలో సమీక్ష చేపట్టారు. విద్యార్థుల గదులు పరిశీలించి, సీజనల్ జ్వరాలు, అంటువ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. మెడికల్ ఆఫీసర్ ప్రదీప్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్, పంచాయతీ కార్యదర్శి ప్రేమలత పాల్గొన్నారు.

## తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగిద్దాం

- చౌటుప్పల్ మండలం సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు
- ముటుకులోజు దయాకర్ చారి

**చౌటుప్పల్, ఆగష్టు 06(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి లో ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతి ఉత్సవాలు ముటుకులోజు దయాకరాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం జీవితాన్ని ధారపోసిన త్యాగధనుడు, తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని జయశంకర్ ఆశయాలను సాధిద్దామని ఈ సందర్భంగా అన్నారు. ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి చౌటుప్పల్ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి చౌటుప్పల్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు నిరంజన్ గౌడ్, బొప్పిడి రాంరెడ్డి, బొడ్డు ముత్యం,6వ వార్డ్ అధ్యక్షులు రావుల ముత్యాలు, జిట్టా కృష్ణ, ఊదరి కిషోర్, కేతరాజు బాలకృష్ణ, ఎండి అస్లాం, రావుల లింగస్వామి, కోయడ లింగస్వామి,నిరంజన్ గౌడ్, ఉడుగు మల్లేష్, అరిగే కిష్టయ్య, బొప్పిడి రాంరెడ్డి, బొంగు స్వామి, రాగిరి సత్యనారాయణ, బొడ్డు ముత్యం, జిట్టా కృష్ణ, ఊదరి కిషోర్, నిమ్మల అచ్చయ్య, వర్గాల సత్తయ్య, ఉదరి శివ, మిద్దెల వీరేశం, బాలగోని శీను, కోయడగాలయ్య, గ్యార సుధాకర్,జిట్టా వెంకన్న,కేతరాజు అంజయ్య, అంతటి రాము గౌడ్, పరిపూర్ణాచారి పాల్గొన్నారు



# గత ప్రభుత్వంలో అధికారిక కార్యక్రమాలను పార్టీ కార్యకలాపాల మలచిన చరిత్ర మీది : కప్పాటి పాండురంగారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** ప్రోటోకాల్ పాటించలేదని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ గత ప్రభుత్వంలో అధికారిక కార్యక్రమాలను పార్టీ కార్యక్రమాల నిర్వహించింది మీరు కాదా అని వ్యాఖ్యానించిన కప్పాటి పాండురంగారెడ్డి. 2018లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే గా గెలుపొంది అధికారంలో ఉన్న బిఆర్ఎస్ లోకి వెళ్లి మంత్రి అయ్యారని,ఎన్నోసార్లు మీరు అధికారిక కార్యక్రమాలను మీ పార్టీ కార్యక్రమాల లాగా నిర్వహించిన విషయం మీరు మర్చిపోయారా, మీర్పేట్, జిల్లెలగూడ చెరువుల ట్రంక్ లైన్ శంఖుస్థాపన కార్యక్రమాల్లో మీరు వ్యవహరించిన తీరు పార్టీ కార్యక్రమం అనేదానికంటే మీ సొంతింటి కార్యక్రమంలాగా నిర్వహించింది ఈ ప్రాంత వాసులు ఇప్పటికీ చెప్పుకుంటారని ఆరోజు స్టేజి మీద కూర్చున్న మీ కుమారుడు కార్తీక్ రెడ్డి ఏ హోదాలో ఉన్నాడు కేటీఆర్ పక్కన కూర్చున్న తీగల కృష్ణారెడ్డి మాజీ ఎమ్మెల్యే కాదా, మాజీ ఎంపిపి తీగల విక్రం రెడ్డి చేత ఓట్ ఆఫ్ థాంక్స్ చెప్పించింది మీరే కదా, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రభుత్వానిదే కదా అందులో జరిగేవన్ని పార్టీ కార్యక్రమాలే కదా మీ పార్టీ వాళ్లు తప్ప ఎవరైనా అందులోకి వస్తున్నారా ఇవన్నీ మర్చిపోయి ప్రోటోకాల్ పాటించడం లేదని రగడ చేయడం ఎంతవరకు సమంజసమని, ఏమీ చేయలేక రాజకీయం చేయడం తప్ప ఇంకోటి కాదన్న విషయం గుర్తుపెట్టుకోవాలని పాండురంగారెడ్డి తెలిపారు.

## మాతృదేవోభవ అనాధ ఆశ్రమానికి ఆర్థిక సాయం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :**మాతృదేవోభవ అనాధ ఆశ్రమం ఆద్వర్యంలో మానసిక వికలాంగులకు నూతనంగా నిర్మించతలపెట్టిన ఆశ్రమాన్ని సందర్శించి అనాధ ఆశ్రమానికి బోర్ ఏర్పాటు చెయ్యటం కోసం తమవంతు సహాయంగా వికారాబాద్ కు చెందినా చింతల శేఖర్ గుప్తా, మద్ది ప్రభాకర్ రెడ్డి, శెట్టి రాజు, శివ ప్రసాద్, సత్యనారాయణ, వెంకటేష్, వీరేశం, రాపాక నరేష్, శ్రీను, గూడెం ప్రశాంత్, పాండు లక్ష రూపాయలను అందించి గొప్ప సహృదయాన్ని చాటారు. ఈ సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి మాట్లాడుతూ అడిగిన వెంటనే స్పందించి బోర్ ఏర్పాటుకు సహకరించిన దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఫలహారం బండి ఊరేగింపులో పాలగొన్న జిల్లా గణేష్

**కూకట్ పల్లి, ఆగస్ట్ 06 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో జన్మభూమి కాలనీ లో జోగిని నీలిమ ఆధ్వర్యంలో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ పలహారంబండి ఊరేగింపు కార్యక్రమంలో సీనియర్ నాయకులు బోయ కిషన్ తోపాటు జిల్లా గణేష్ నేత పాల్గొన్నారు. శ్రావణ మాసంలో తెలంగాణ అనేక గ్రామాల్లో ఎల్లమ్మ, పోషమ్మ తల్లులను కొలవడం బోనాలు సమర్పించడం ఆనవాహితి. ఇందులో భాగంగా జిల్లా గణేష్ నేత బుధవారం ఎలమ్మబండ ప్రాంతంలో అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో ఆహ్వానించడం అదృష్టంగా భావిస్తు అమ్మవారి కృప మన అందరిపైన ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాయి, పత్యంమహేష్, రవీందర్, వెంకటకృష్ణ, సుధాకర్, గిరి తదితరులు పాల్గొన్నారు.




## జండా చౌరస్తాలో రోడ్డుపై మళ్లీ బండ్ల దుకాణాల ఏర్పాటు

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ న్యూస్ ఆగస్ట్ 6:** పెద్దపల్లి: జిల్లా కేంద్రంలోని జండా చౌరస్తాలో ఇటీవల విస్తరించిన రోడ్డుపై రెండు రోజుల్లోనే మళ్లీ తోపుడు బండ్లు, రాఖీల, పండ్ల దుకాణాలు నిలిపారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. పండుగ సీజన్‌లో రద్దీ పెరిగిపోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యం ఎదుర్కొంటున్నారు. దుకాణదారులకు వేరే ప్రాంతంలో ప్రత్యామ్నాయ స్థలాలను కేటాయించాలని, రహదారి స్పష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.


## వర్షాలు కురవాలని వర్తక సంఘం ఆధ్వర్యంలో సరళ మైసమ్మకు బోనాలు



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 06(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలో వర్షాలు బాగా కురవాలని కోరుతూ వర్తక సంఘం సభ్యులు ఆధ్వర్యంలో సరళమైసమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగాలకు వర్షాలు అత్యంత కీలకమని భావించిన వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని, వ్యాపారాలు వృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వంగరి రఘు,ప్రధాన కార్యదర్శి పాలకుర్ల యాదయ్య, ఉపాధ్యక్షులు శికిల మెట్ల వెంకటేశం,కోశాధికారి ఇడుకుల్ల సురక్షితం,సహాయ కార్యదర్శి తెలంగాణ బిక్షం,గౌరవ అధ్యక్షుడిగా మురారిశెట్టి వెంకటయ్య, గౌరవ సలహాదారులుగా మొగుదాల సత్తయ్య, చిలువేరు అంజయ్య, చిలువేరు బిక్షం, కార్యవర్గ సభ్యులు రాసాల యాదయ్య, ఇడుకుల్ల ప్రేమ్ చందర్, ఉప్పల వెంకటేష్, చిలువేరు శంకర్, చిలువేరు రమేష్ తదితరులు పాల్గొన్నారు

# బ్యాంకుల ద్వారా లోన్లు పొందండి తిరిగి చెల్లించండి

- ఎస్బిఐ మేనేజర్ స్వానిత
- అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలను పొందాలి: ఎస్ఎస్టి కౌన్సిలర్ మల్లేష్



**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా :** గుండాల మండల పరిధిలోని అనంతారం గ్రామంలో ఎస్బిఐ బ్యాంకు,సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో బ్యాంకుల పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్బిఐ మేనేజర్ స్వానిత,ఫీల్డ్ ఆఫీసర్ ప్రభాకర్ లు మాట్లాడుతూ ప్రైవేటు ఫైనాన్స్ ల ద్వారా డబ్బులు తీసుకోవద్దని అధిక వడ్డీలు వసూలు చేస్తాయి ఆర్థికంగా మీ కుటుంబాలు నష్టపోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి బ్యాంకుల ద్వారా మాత్రమే లోన్లు తీసుకొని సరైన సమయంలో చెల్లించాలని ప్రతి ఒక ఖాతాదారులు ఆగిపోయిన ఖాతాలను కేవైసీ పత్రాలు బ్యాంకులో ఇచ్చి రెన్యువల్ చేసుకోవాలని తెలిపారు.ఎస్ఎస్ టి ఎన్జీవో కౌన్సిలర్ పురుగుల మల్లేష్ మాట్లాడుతూ బ్యాంకుల్లో ఖాతా కలిగిన ప్రతి ఒక్కరు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన(20రూ.),ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన(436రూ.) ఇన్సూరెన్సును చేయించుకోవాలని 18సం.నుండి 40సం.మధ్య వయసు కలవారు అటల్ పెన్షన్ యోజన తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో మరిన్ని ప్రయోజనాలు ఉన్నాయని సైబర్ మోసాలకు గురి అయినట్లయితే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి తెలియపరచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంకు సిబ్బంది సాయికుమార్,సాంబ,ఎస్ ఎస్ టి కౌన్సిలర్ నోముల ప్రవీణ్,వివో ఏ పద్మ,మమత, రామచంద్రు,మహిళా సంఘం సభ్యులు గ్రామ ప్రజల పాల్గొన్నారు.

# ప్రజలు బాధ్యతాయుతంగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

**బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్చంద్ర**



**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజలు బాధ్యతాయుతంగా తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్చంద్ర సూచించారు. కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా బుధవారం కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్లోని వీరబ్రహ్మేంద్ర కాలనీలో తడి, పొడి, హానిక చెత్తపై కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. అండర్ గ్రౌండ్ డ్రై నేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఏఈఈ వి.రాజ్కుమార్, జి.వెంకటరెడ్డి, వార్డు ఆఫీసర్, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, ఆర్పీలు, శానిటరీ జవాన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాజాని చైతన్యపరిచిన గొప్ప వ్యక్తి గద్దర్

**మునుగోడులో గద్దర్ కు ఘన నివాళులు**

**ఆటా పాటలతో హెూరెత్తించిన కళాకారులు**

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ ఉద్యమ కళాకారుల ఆధ్వర్యములో ప్రజా యుద్ధ నౌక గద్దర్ ద్వితీయ వర్ధంతి అంబేద్కర్ చౌరస్తాలో గద్దర్ అభిమాన సంఘం నాయకులు కళాకారుడు వనం లింగయ్య సభను నిర్వహించారు.. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు..డాక్టర్ అంబేద్కర్ కోరుకున్న కుల నిర్మూలన జరగాలని,మార్క్స్ కోరుకున్న దోపిడి వర్గం నిర్మూలన జరగాలని చివరి వరకు గద్దర్ పోరాడారు అని గుర్తుకు తెచ్చారు..తన పాటతో ఆటతో సమాజాని చైతన్యపరిచి చివరి శ్వాస వరకు ప్రజల పక్షాన నిలిచి తరతరాలకు ఉద్యమ స్ఫూర్తిని అందించిన గొప్ప వ్యక్తి గద్దర్ అన్నారు.ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు..కళాకారులు రడం నర్సింగ్ రావు, మాలిగ యాదయ్య,సైదులు కళాకారులు,గద్దర్ అభిమాన సంఘం నాయకులు పాల్గొన్నారు..





# సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను శంకుస్థాపన చేసిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 06 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని రోడ్డు నం.16 వ వార్డు రాజీవ్ గాంధీ నగర్ లో సీసీ రోడ్డు, డ్రైనేజీ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమస్యపై స్పందించి మున్సిపల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి మంజూరు చేయించిన నియోజకవర్గ ఇంచార్జి కొలను హన్మంత్ రెడ్డి శంకుస్థాపన పనుల కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోలన్ కృష్ణ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి, తడకండి సాయిరాజ్, ఎర్రోళ్ల విష్ణు, ఎత్తరి నాని, మొహమ్మద్ షకీల్, బొమ్రాజ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# కల్వకుర్తి నూతన ఆర్డీఓ గా బాధ్యతలు స్వీకరించిన జనార్దన్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి నూతన ఆర్డిఓ గా జనార్దన్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజర్ గా పని చేస్తూ కల్వకుర్తికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని శాఖపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా కల్వకుర్తి నూతన ఆర్డీఓ ను కల్వకుర్తి రెవిన్యూ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల తహసిల్దార్లు శాలువాలతో సన్మానించి పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. గతంలో కల్వకుర్తి ఆర్డీఓగా పనిచేసిన శ్రీను నాయక్ పదోన్నతిపై నారాయణపేట జిల్లాకు అదనపు కలెక్టర్ గా వెళ్లారు.

# బీజేఎంసీ ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కమీషనర్కు వినతిపత్రం అందజేత



**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేలా అధికారులు చొరవ చూపాలని బీజేఎంసీ ఆల్ కాలనీస్ ఫెడరేషన్ సభ్యులు కోరారు. ఈ మేరకు బుధవారం బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్చంద్రను బీజేఎంసీ ఆల్ కాలనీస్ ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులు, పిబిఈఎల్ సిటీ, పరిసర ప్రాంతాల నివాసితులతో కలిసి వినతిపత్రం అందజేశారు. మెయిన్ రోడ్ నుంచి పిబిఈఎల్ సిటీ వరకు బిటి రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వైష్ణవి ఓసిస్ పక్కన ఉన్న లేన్ నుంచి మూసీ వరకూ అండర్ గ్రౌండ్ డ్రై నేజీ పని, ఇది లోనెట్టా విలాస్ వద్ద సమస్యలు సష్టిస్తుందన్నారు. వివిధ కాలనీలలో వీధి దీపాల సంబంధిత విద్యుత్ సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ సమస్యలపై కమీషనర్కు విన్నవించామన్నారు. ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ కాలనీస్ ఫెడరేషన్ సభ్యులు పాల్గొన్నారు.










## సీతారంపురంలో వీధి దీపాల ఏర్పాటుకు అజారుద్దీన్ కృషి

**మిర్యాలగూడ, ఆగస్టు 6(క్రైమ్ మిర్రర్ ):** మిర్యాలగూడ 42వ వార్డు సీతారంపురం ప్రాంతంలో గత కొన్ని రోజులుగా వీధి దీపాలు మరిగిపోవడంతో ప్రజలు చీకట్లో తీవ్ర అసౌకర్యాలకు లోనయ్యారు. ఈ విషయాన్ని గమనించిన వార్డు ఇన్‌చార్జ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ అజారుద్దీన్ తక్షణమే స్పందించారు.ప్రజల అవసరాన్ని అర్థం చేసుకున్న అజారుద్దీన్, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) సహకారంతో వీధి దీపాల మరమ్మతు పనులు వేగవంతం చేశారు. ఆయనే స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించడంతో కొద్ది గంటల్లోనే అన్ని దీపాలు వెలిగేలా చేశారు.ఈ సందర్భంగా పలువురు స్థానికులు మాట్లాడుతూ.. చిన్న సమస్యకైనా వెంటనే స్పందించి పరిష్కరించే నేతలే ప్రజల భవిష్యత్తు నేతలవుతారు. అజారుద్దీన్ మా మధ్య ఉంటూ సహాయం చేస్తున్న తీరు అభినందనీయం అన్నారు.శివారు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కోసం పాటుపడుతున్న అజారుద్దీన్ రాజకీయంగా ప్రగతిపథంలో ఉన్న యువ నాయకుడిగా పేరు తెచ్చుకుంటున్నారు. ప్రజల్లో జనాధరణ పొందుతూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ స్థానిక రాజకీయాల్లో సుస్థిర స్థానం ఏర్పరుచుకుంటున్న ఆయన సేవాభావం ప్రశంసనీయం.

వరద నీటి ప్రవాహంతో నిండుకుండలా హిమాయత్‌సాగర్

## ఏ క్షణంలోనైనా గేట్లు ఎత్తేందుకు సిద్ధంగా ఉండాలి

**గండిపేట్(క్రైం మిర్రర్):** వరద నీటి ప్రవాహంతో హిమాయత్‌సాగర్ జలాశయం నిండుకుండలా మారింది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు వరద నీరు ఏరులై పారుతూ సాగర్‌లోకి వచ్చి చేరుతున్నాయి. ఈ సందర్భంగా జలాశయాన్ని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర బుధవారం సందర్శించి పరిశీలించారు. ఏ క్షణంలోనైనా గేట్ల ఎత్తే అవకాశం ఉందని తెలిపారు. పూర్తిస్థాయి నీటి మట్టం 1763.50 అడుగులు కాగా ప్రస్తుతం నీటి మట్టం 1762.40 అడుగులకు చేరుకుందన్నారు. మరో అడుగు వరద నీరు వచ్చి చేరితే గేట్లు తెరిచే అవకాశం ఉందన్నారు. దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ చంద్రారెడ్డి, డిఈ ఈ యాదయ్య, జలమండలి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గోపాల్‌నగర్‌లో పది రోజులలో తారు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలి

- బండి రమేష్ సూచనతో డీసీకి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు గాదె శివ చౌదరి, లక్ష్మయ్య
- వర్షాలు తగ్గగానే పనులను ప్రారంభిస్తాం... డిప్యూటీ కమిషనర్

**కూకట్ పల్లి, ఆగస్ట్ 06 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి 114వ డివిజన్ గోపాల్‌నగర్‌లో పాడైపోయిన 40 ఫీట్ల రోడ్డు సమస్యకు త్వరలో పరిష్కారం దొరకనుంది. గత కొన్ని నెలలుగా ఈ ప్రధాన రహదారి గుంతలు, మట్టి, మురికితో పూర్తిగా దెబ్బతిని స్థానికుల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగిస్తోంది. వర్షాకాలంలో పరిస్థితి మరింత దయనీయంగా మారడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. అనేకసార్లు రెండు చక్రాల వాహనాలు జారిపడి ప్రమాదాలు జరగడంతో కాలనీవాసులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువనేత గాదె శివ చౌదరి టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్ దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే చర్యలు తీసుకోవాలని పార్టీ నాయకులకు సూచించారు. ఆయన సూచన మేరకు కాంగ్రెస్ యువనేత గాదె శివ చౌదరి, సీనియర్ నాయకుడు లక్ష్మయ్య మంగళవారం జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ఇస్లావత్ నాయక్‌ను స్వయంగా కలిసి పరిస్థితిని వివరించారు. గోపాల్‌నగర్



40 ఫీట్ల రహదారిని పూర్తిగా కొత్తగా నిర్మించాల్సిన అవసరం ఉందని వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంపై స్పందించిన డిప్యూటీ కమిషనర్ ఇస్లావత్ నాయక్, వర్షాలు తగ్గిన వెంటనే పది రోజుల్లో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, కాలనీలో తరచూ జరిగే రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ఇప్పటికే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్త రహదారి నిర్మాణంపై హామీ రావడంతో గోపాల్‌నగర్ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు తీసుకున్న చొరవకు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్

- మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అవశ్యకతను ప్రపంచానికి చాటిన మహోజ్ఞాని, తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ కురుమ అన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా కొత్తపల్లి జయశంకర్ విశ్వవిద్యాలయం వద్ద ఆయన విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు తన మేథో సంపత్తి, శక్తి యుక్తి, మార్గనిర్దేశం చేసి కేసిఆర్ లాంటి మహానాయుడిని తెలంగాణకు అందించిన గురుతుల్యులు ఆచార్య జయశంకర్‌సార్ అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా, ఉద్యమమే ఊపిరిగా జీవించితన తెలంగాణ ఉద్యమ చుక్కాని ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని కొనియాడారు. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలుగుతున్న నేటి తరుణంలో తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడటానికి జయశంకర్ సాగర్ ఉద్యమ స్ఫూర్తిని,



సిద్ధాంతాలను భావితరాలకు అందించాల్సిన అవశ్యకత ఇప్పుడు ఎంతగానో ఉందన్నారు. దీనికి తెలంగాణవాదులందరూ కంకణబద్ధులూ ఉంటారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నోముల రాముయాదవ్, సోమ శ్రీనివాస్‌గుప్తా, రాజేష్‌యాదవ్, ఏడ్లకాడి సూర్యం, కొంపల్లి జగదీష్ నేత, జి.రాజు, ఈర్లపల్లి ప్రవీణ్, వెంకటరమణ, ఆర్.కుమార్, జగన్, బాలరాజు, దుర్గప్రసాద్, సునీల్, మల్లేష్, ప్రవీణ్, సన్నీ, కార్తీక్, రాజు, అనిల్‌కుమార్, జనార్ధన్, నరహరి, సుమన్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండ్లగూడ జాగీరు కార్పొరేషన్ కార్యాలయంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమాలు

**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కిస్మత్‌పూర్‌లోని కార్యాలయంలో ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా జరిగాయి. కమీషనర్ శరత్‌చంద్ర ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అధికారులు, సిబ్బంది అందరూ నినాదాలతో నివాళులు అర్పించారు. ఆయన సేవలను గుర్తు చేసుకోని కొనియాడరాఉ. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ శివకుమార్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డి, మున్సిపల్ సిబ్బంది, నాయకులు నరేందర్‌బాబు, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.



## జై భీమ్ జై రామ్ సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు

**గండిపేట్(క్రైం మిర్రర్):** స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయులు, తెలంగాణ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని జై భీమ్ జై రామ్ సంఘం ప్రేమావతి పేట అధ్యక్షులు రాజుకుమార్ అన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకోని విశ్వవిద్యాలయంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన సేవలను గుర్తు చేసుకోని కోనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం, సభ్యులు జి.లేవిరాజ్, ఆగపల్లి నర్సింహ్మా, దావిడ్, గడ్డం సత్తయ్య, నడికూడ యాదగిరి, ఎరుకలి రాజలింగం, గోల్కొండ రాములు, శంకరయ్య, బైండ్ల భాస్కర్, సునిగంటి యాదయ్య, బండ్లగూడెం గోపయ్య, ఎం. భీమ్లానాయక్, కవ్వగూడెం జనార్ధన్, గోల్కొండ నరహరి, ఎడ్లకాడి అనిల్‌కుమార్, బర్ల సుమన్ పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నడవాలి

**అర్హులైన ప్రతి ఒక్కరికి కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా జరగాలి : మైనార్టీ ప్రజలు**

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అనర్హులు పేర్లు నమోదు చేయడం జరిగిందని, వాటిని వెంటనే తొలగించి నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చూడాలని బుధవారం ఎంపీడీవో కు వినతి పత్రాన్ని మండల కేంద్రానికి చెందిన మైనార్టీ ప్రజలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా లబ్ధిదారులను గుర్తించాలని లబ్ధిదారుల ఎంపిక పారదర్శంగా జరగాలని ప్రజాపాలనల్లో దరఖాస్తు చేసుకుని గ్రామసభల్లో అర్హులుగా జాబితాలో నమోదైన వారి పేర్లను ఫైనల్ లిస్టు తొలగించడం దుర్మార్గమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# సెప్టెంబర్ 3,4 తేదీలలో విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఎంజీఐటీలో సాంకేతిక సదస్సు%-2025

**గండిపేట్(క్రైం మిర్రర్):** విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఎంజీఐటీలో సాంకేతిక సదస్సు 2025ను నిర్వహించనున్నారు. ఐఎస్‌టిఈ స్టూడెంట్స్ చాప్టర్%-%ఎంజీఐటీ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు మెజిస్ట్రిక్ట్%-%2025ను సెప్టెంబర్ 3, 4వ తేదీలలో జరగనుంది. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ సదస్సు ఇప్పుడు పదవ ఎడిషన్‌గా జరుగుతుంది. ఇది భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకోని ఇంజనీర్ల దినోత్సవ వేడుకలలో భాగంగా నిర్వహిస్తున్నారు. ఈ జాతీయ స్థాయి కార్యక్రమం ఇంజనీరింగ్ విద్యార్థులు తమ సాంకేతిక ప్రతిభను ప్రదర్శించడానికి, దేశవ్యాప్తంగా ఉన్న ఇతర కళాశాలల విద్యార్థులతో తమ ఆలోచనలు పంచుకోవడానికి, పరస్పర శిక్షణ, సృజనాత్మక ఆలోచనల మార్పిడి జరిపేందుకు ఒక గొప్ప వేధికగా నిలుస్తుంది. ఈ రెండు రోజుల సాంకేతిక ఉత్సవంలో పేపర్/ పోస్టర్ ప్రజెంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్పో, సర్క్యూట్ రిలే, డ్రోన్స్ అండ్ రోబోటిక్స్, క్యాడలాథన్, అడిటివ్ మానుఫ్యాక్చరింగ్, కోడ్ స్క్రాంబుల్, ప్రాంప్ట్ ప్రాడిజీ, ఎలక్ట్రిక్ క్యాప్, ఫ్రంట్ ఎండ్ డెవలప్‌మెంట్/ డిజైన్, కన్స్ట్రక్ట్ గ్రేట్‌క్రాషర్, టెకీ క్విజ్, ఇంకా అనేక ఇతర సాంకేతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ జి.చంద్రమోహన్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుధాకర్‌రెడ్డి, కన్వీనర్ డాక్టర్ ఎస్.మాధవరెడ్డి, అన్ని శాఖల హెచ్‌వోడీలు, అధ్యాపక బృందం, విద్యార్థులు కలిసి పోస్టర్, బ్రోచర్‌ను ఆవిష్కరించారు.



# నెక్నాంపూర్ పెద్ద చెరువులో కలుషిత నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలి





**నిధులు మంజూరైన వాటిని వృధా చేస్తున్నారు**

**మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ**

**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీ నెక్నాంపూర్ పెద్ద చెరువు చుట్టూ ఉన్న జనావాసాలలో నివసిస్తున్న ప్రజలు పడుతున్న ఇబ్బందులు ప్రత్యేక్షంగా తెలుసుకునేందుకు బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ రికార్డుల ప్రకారం 400 ఏళ్లపై చిలుకు ఘన చరిత్ర కలిగిన కూలికుతుబ్‌షాహి కాలం నాటి నుంచి ఉన్న 99 ఎకరాల నెక్కాంపూర్ ఇబ్రహీంబాగ్ పెద్ద చెరువు ప్రస్తుతం పూర్తిగా మణికొండ మున్సిపల్ పరిధిలో నివసించే లక్షలాది ప్రజలు విసర్జిస్తున్న మురుగు నీటితో నిండిపోయిందన్నారు. చెరువు చుట్టు పక్కల వేలాధి జనావాసాలలో నివసిస్తున్న ప్రజలకు సంబంధించిన మురుగు నీరూ కూడా ఇందులో చేరడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ప్రభుత్వం 2022లో సర్వే నెంబర్ 32 నుంచి 44 వరకు ఉన్న ప్రభుత్వ ఆధీనంలో ఉన్న శిఖం భూముల్లో పది ఎకరాలు మురుగునీటి శుద్ధి వ్యవస్థను నిర్మించాలని, చెరువుని అభివృద్ధి చేయాలని సదుద్ధేశంతో రూపాయలు 22 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. కానీ ప్రణాళిక లోపమో లేక అధికారుల తప్పిదమో తెలియదు కానీ మురికినటి శుద్ధి కేంద్రాన్ని నిర్మించాల్సిన చోట కాకుండా తరలించి జనావాసాలకు దగ్గరగా నిర్మించడానికి ప్రయత్నించగా స్థానికులు వ్యతిరేకించడం జరిగిందన్నారు. ఇప్పటికే చెరువుకు సంబంధించిన బఫర్ జోన్ కొంత మేర అక్రమణకు గురైందన్నారు. అన్నిటికన్నా దురదృష్టకర విషయం ఏమిటంటే మంజూరైన 22 కోట్ల రూపాయలలో దాదాపు 8 కోట్లు వెచ్చించి అక్కరకు రాని చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మాణం, చిన్న చిన్న బ్రిడ్జీలు, కొంతమేర భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నిర్మించడం జరిగిందన్నారు. కాకపోతే ప్రస్తుతం మణికొండ మున్సిపల్ పరిధిలో నివసించే లక్షలాధి ప్రజలకు చెందిన మురుగు నీటితో పాటు పెద్ద చెరువు మొత్తం చెత్తాచెదారం పేరుకుపోవడంతో ప్రభుత్వ సొమ్ము వృధా వ్యయసగానే మిగిలిందన్నారు. ఇక ఐదు సంవత్సరాల పురపాలక సంస్థ పరిపాలన కాలంలో పెద్ద చెరువు నుంచి మూసికి పోయే మురికి నీటి వ్యవస్థను అభివృద్ధి పరచడం కోసం కౌన్సిల్ సమావేశాల్లో చర్చింకపోవడం లేదా అప్పటి ప్రభుత్వ దృష్టికి ఒక నిర్దిష్ట కార్యక్రమాన్ని తెలియజేయకపోవడం అత్యంత శోచనీయమన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం మూసీ నదిని శుద్ధి చేసి అభివృద్ధి చేయాలని ప్రణాళికా రచించిన కారణంగా ఇబ్రహీంబాగ్ పెద్ద చెరువులో కలుషిత డ్రైనేజీ నీరు కలవకుండా శుద్ధి చేయడం లేక మురుగునీరు చెరువులో చేరకుండా ప్రత్యేక డ్రైనేజీ వ్యవస్థను ఏర్పర్చి మురికి నీటిని నేరుగా మూసీ దగ్గర కలిపే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ, స్థానిక మాజీ కౌన్సిలర్ పద్మారావు, మణికొండ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్, ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, అందే లక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్, మహమ్మద్ ఆరిఫ్, యాలాల కిరణ్, సుమనళిని, సుమన్, షేక్ ఆరిఫ్, బాబురావు, కందాడ ప్రవీణ్‌కుమార్, తిరుపతి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# వర్సిటీలో ఘనంగా ఆచార్య కొత్తపల్లి జయంతి వేడుకలు



**గండిపేట్(క్రైం మిర్రర్):** ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో జరిగిన కార్యక్రమంలో జయశంకర్ సార్ చిత్రపటానికి రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సిహెచ్. విద్యాసాగర్ పూలు అర్పించారు. ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. తెలంగాణ ఉద్యమం విజయవంతమై ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాకారం కావడానికి జయశంకర్ సార్ కారణమని విద్యాసాగర్ అభిప్రాయపడ్డారు. అటువంటి నిస్వార్థ, నిజాయితీపరుడైన జయశంకర్ సార్ పేరుని వ్యవసాయ విశ్వవిద్యాలయానికి పెట్టడం మనందరికీ గర్వకారణమని అన్నారు. జయశంకర్ సార్ ఆశయాలని కొనసాగించడానికి అందరూ కృషి చేయాలని రిజిస్ట్రార్ పిలుపునిచ్చారు. జయశంకర్ సార్ ప్రత్యేక తెలంగాణ కోసం చేసిన అవిరామ కృషిని విస్తరణ సంచాలకులు డాక్టర్ ఎం. యాకాద్రి, సీడ్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ సెంటర్ డైరెక్టర్ మరియు విశ్వవిద్యాలయం బీసీ సెల్ ఆఫీసర్ ఇన్చార్జ్ డాక్టర్ సిహెచ్. దామోదర రాజు, ఇతరులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, బోధన, బోధనేతర, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొని జయశంకర్ సార్ కి ఘనంగా నివాళులు అర్పించారు. జయశంకర్ సార్ అమర్ రహే అని నినాదాలు ఇచ్చారు.